


అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 268 ఎడిటర్: కె.యువరాజ్ బుధవారం 8-7-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు


# కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం: రేవంత్ రెడ్డి





## - నాచారంలో బాలామృతం కొత్త ప్లాంట్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి...

**ఉప్పల్ /జూలై 7 / వన్ నేషన్ :** నాచారంలోని తెలంగాణ ఫుడ్స్ ప్రాంగణంలో నిర్మించిన బాలామృతం నూతన ఉత్పత్తి ప్లాంట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం ఉదయం లాంఛనంగా ప్రారం భించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగో పాల్, స్థానిక ఎమ్మెల్యే బండా రి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్, తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ ఫహీమ్, టీఎస్ఐఐసీ (TSIIC) చైర్మన్ నిర్మల జగ్గారె డ్డి తదితరులు హాజరయ్యా రు.ప్లాంట్‌ను ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి, బాలామృతం తయారీ మరియు ప్యాకింగ్ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, గర్భిణీలు, బాలింత లు మరియు చిన్నారులకు పౌష్టికాహారం అందించాలనే గొప్ప లక్ష్యంతో అప్పట్లో ఇంది రాగాంధీ మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రారంభించిన ఈ కార్యక్రమం, నేడు ఒక సమర్థ వంతమైన పరిశ్రమగా విస్తరిం చడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు.రాజకీయాల్లో

4లో




## - పెరుగుతున్న ఇథనాల్ డిమాండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి - 11 వేల మందికి ఉద్యోగ అవకాశాలు

**అమరావతి, జులై 7 (వన్‌నేషన్):** రైతు కుటుంబాలు కూడా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా పారిశ్రామికీకరణ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఇథనాల్‌కు డిమాండ్ పెరగనున్న నేపథ్యంలో ఆ రంగంలో రైతులను ప్రోత్సహించాలని సూచించారు. రూరల్ ఎకానమీని బలోపేతం చేసేలా ఇథనాల్ పరిశ్రమల ఏర్పాటు దిశగా సమగ్ర ప్రణాళికలను రూపొందించాలని చెప్పారు. ఇథనాల్, మీథేన్, ఏవియేషన్ ఇంధనానికి సంబంధించి ఒక ప్రత్యేక పాలసీ రూపొందించాలన్నారు. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం 19వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రూ. 9,676 కోట్ల పెట్టుబడులు, 10,931 మందికి ఉద్యోగావకాశాలను కల్పించే 11 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పెట్రోల్‌లో కలిపేందుకు ఇథనాల్ భారీగా అవసరం కానుందని చెప్పారు. ఇథనాల్ బ్లెండింగ్ 40 శాతానికి పెరిగితే, మొక్కజొన్న పంటకు డిమాండ్ ఏర్పడుతుందని అన్నారు. ఇథనాల్ తయారీ రంగంలో వచ్చే అన్ని పెట్టుబడులను ప్రోత్సహించాలని సూచించారు. సంపద సృష్టి, సర్క్యులర్ ఎకానమీ అనేది ప్రభుత్వ విధానమని వెల్లడించారు. ఇక రాష్ట్ర పర్యాటక రంగంలోనూ అపార అవకాశాలున్నాయని చంద్రబాబు

4లో

# హైదరాబాద్‌లో "డైలీ షటిల్స్" సేవలకు ఘన ప్రారంభం

## ఐటీ ఉద్యోగుల రోజువారీ ప్రయాణాన్ని సులభతరం చేసే వినూత్న రవాణా సేవ



**హైదరాబాద్, జులై 7 (వన్‌నేషన్):** నగరంలో ఐటీ కంపెనీల ఉద్యోగుల రోజు వారీ ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా, సురక్షి తంగా, సమయపాలనతో అందించేందుకు SMAAT Daily Shuttles Services Private Limited ఆధ్వర్యం లో ప్రారంభించిన Daily Shuttles సేవలను మంగళ వారం హైదరాబాద్‌లోని JRC కన్వెన్షన్లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రవాణా �& బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ హాజరై సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ శ్రీ మధు యాష్కీ గౌడ్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రవాణా, రోడ్లు & భవనాల శాఖ) శ్రీ వికాస్ రాజ్, IAS, తెలంగాణ రవాణా కమిషనర్ శ్రీ కె. ఇలంబరితి, IAS, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. రమేష్, IAS అదనపు రవాణా కమిషనర్ శ్రీ సి. రమేష్ గౌరవ అతిథు లుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహ కులు మాట్లాడుతూ, డైలీ షటిల్స్ ద్వారా హైదరాబాద్‌లోని వివిధ ఐటీ కారిడార్లకు ఉద్యోగులు ప్రతిరోజూ సౌకర్యవంతంగా, సమయానికి, ట్రాఫిక్ ఒత్తిడి లేకుండా ప్రయాణించేలా ప్రత్యేక బస్సు సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఈ సేవల ద్వారా వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గడంతో పాటు ట్రాఫిక్ రద్దీ, కాలుష్యం తగ్గించడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అత్యాధునిక సౌకర్యాలు, భద్రతా ప్రమాణాలు, సమయపాలన, సౌకర్యవం తమైన సీటింగ్, డిజిటల్ బుకింగ్ వంటి ప్రత్యేకతలతో ఉద్యోగులకు నాణ్యమైన ప్రయాణ అనుభవాన్ని అందించడమే తమ లక్ష్యమని సంస్థ ప్రతినిధులు తెలిపారు. పర్యావరణ హితమైన, స్మార్ట్ నగర రవాణా వ్యవస్థ అభివృద్ధికి డైలీ షటిల్స్ ఒక కొత్త అడుగుగా నిలుస్తుందని కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు అభినందించారు. Ph: 81210 98787.







**ఇరాన్, జులై 7:** హోర్ముజ్ జలసంధిలో ప్రయాణిస్తున్న రెండు వాణిజ్య నౌకలపై ఇరాన్ రెవల్యూషనరీ కార్ప్స్ గార్డ్స్ దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ రెండు నౌకలపై ఐఆర్‌జీసీ మిస్సైల్స్ ప్రయోగించింది. ఈ దాడుల్లో నౌకలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. అయితే.. ఈ దాడుల కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. మరో ఘటనలో.. ఒమన్‌లోని లిమా తీరంలో దక్షిణ దిశగా ప్రయాణిస్తున్న ఓ ఆయిల్ ట్యాంకర్‌ను పేలుడు వస్తువు బలంగా ఢీకొట్టింది. ట్యాంకర్ దెబ్బతింది. అమెరికా, ఇరాన్‌ల మధ్య శాంతి ఒప్పందం జరిగిన తర్వాత కూడా ఇరాన్ దాడులకు పాల్పడటంపై అమెరికా ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. శాంతి ఒప్పందాన్ని పక్కన పెట్టేసి ఇరాన్ హోర్ముజ్‌లో వాణిజ్య నౌకలపై దాడులు చేయడంతో అమెరికా ప్రతీకార దాడులకు దిగింది. మంగళవారం ఖేష్మ్ ఐల్యాండ్, బందర్ అబ్బాస్, సిరిక్ వంటి 10 ప్రాంతాల్లో దాడులు చేసింది. ఇరాన్ దురాక్రమణ ప్రమాదకరం, సీజ్‌ఫైర్‌ను ఉల్లంఘించడమేనని అమెరికా పేర్కొంది. వాణిజ్య నౌకలపై దాడికి ప్రతిస్పందనగానే దాడులు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు యూఎస్ సెంట్రల్ కమాండ్ బుధవారం ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. 'అంతర్జాతీయ జలమార్గంలో అమాయక పౌరులు ఉన్న వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ దాడులు చేస్తోంది.


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా?

బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?

అయితే రండి...



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240



# ఘనంగా జగ్గారెడ్డి, జయ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



సంగారెడ్డి, జులై 7 (వన్‌నేషన్): సంగారెడ్డి లో ఘనంగా టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పుట్టినరోజు వేడుకలు. తమ అభిమాన నేత జన్మదినం సందర్భంగా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిన జగ్గారెడ్డి అభిమానులు, కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు.



















# యాదవులకు కేబినెట్ లో ప్రాతినిధ్యం కల్పించాలి

## డాక్టర్ శ్రీశైలం యాదవ్ వీరబోయిన



**తుంగతుర్తి/ వన్ నేషన్ :** తెలంగాణ కేబినెట్ లో యాదవులకు ప్రాతినిధ్యం కల్పించాలని డాక్టర్. శ్రీశైలం యాదవ్ వీరబోయిన నియోజకవర్గ ఇంచార్జి -యాదవ రాజ్యాధికార సాధన సమితి తుంగతుర్తి నియోజకవర్గం 2024-25 సామాజిక, విద్యా, ఉపాధి, ఆర్థిక, రాజకీయ, కుల సర్వేప్రకారం యాదవుల జనాభా 5.7% (20.22 లక్షలు) ఉందని తెలిపారు. పెద్దసంఖ్యలో ఉన్న యాదవ సమాజానికి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం ఇవ్వడం సామాజిక బాధ్యత అని అన్నారు.

# చకోరి ఫుడ్ హబ్ లో రుచికరమైన రావులపాలెం కుండ బిర్యాని లభ్యం



**వనస్థలిపురం/వన్ నేషన్ :** వనస్థలిపురం రెడ్ ట్యాంక్ నుండి బి.యన్.రెడ్డి నగర్ వెళ్లే దారిలో చకోరి ఫుడ్ హబ్ లో రుచికరమైన రావులపాలెం కుండ బిర్యాని లభిస్తుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మా వద్ద సరికొత్త రుచుతో సుచి శుభ్రతతో లైవ్ లో వండిన రావులపాలెం కుండ బిర్యాని లభిస్తున్నట్లు తెలిపారు. మొత్తం మావి హైదరాబాద్ లో ఏడు బ్రాంచ్లు ఉన్నాయని, నాలుగు మణికొండలో, ఎల్బీనగర్ పరిసర ప్రాంతాల్లో మూడు ఉన్నాయని అన్నారు. ఇలాంటి రావులపాలెం కుండ బిర్యాని ఈ ప్రాంతంలో ఎక్కడ లేదని అన్నారు. కావున పరిసర ప్రాంత ప్రజలు ఇక్కడికి విచ్చేసి తమ రావులపాలెం కుండ బిర్యాని ఆస్వాదించండని కోరారు. మరిన్ని వివరాల కొరకు 7989015557 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.

# సింగరేణికే తాటిచర్ల-2 బొగ్గు

**- 182 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు -**
**1200 అదనపు ఉద్యోగాలు: కిషన్‌రెడ్డి -**
**తాటిచర్ల కేటాయింపుపై సింగరేణి హర్షం**



**వరంగల్, జూలై 7 (వన్ నేషన్):** తాటిచర్ల-2 బొగ్గు గని ఎట్టకేలకు సింగరేణికే దక్కింది. ఎలాంటి వేలం లేకుండానే.. కేంద్ర ప్రభుత్వం ఈ గనిని సింగరేణికి కేటాయించింది. తెలంగాణలోని బొగ్గుగనులను కేంద్రం వరుసగా వేలం వేస్తుండటంతో.. తప్పేందుకు సింగరేణికి గనులు కరువయ్యే పరిస్థితి నెలకొంది. సంస్థ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో.. తాటిచర్ల-2 గనిని సింగరేణికే కేటాయిస్తున్నట్లు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఢిల్లీలో ప్రకటించడంతో సంస్థ కార్మికుల్లో హర్షాతిరేకాలు నెలకొన్నాయి. రాష్ట్ర అభివృద్ధి, సింగరేణి భవిష్యత్తు, కార్మికులు, రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ గనిని సింగరేణికే కేటాయించాలంటూ.. ప్రధాని మోదీని తాను అభ్యర్థించానని, అందుకు ఆయన అనుమతిచ్చారని, దీంతో ఆ ఫైల్‌పై తాను మంగళవారమే సంతకం చేశానని కిషన్‌రెడ్డి చెప్పారు. 2020 నుంచి ఇప్పటివరకూ ఏ బొగ్గు గనినీ వేలం లేకుండా ప్రభుత్వ రంగ సంస్థకు ఇవ్వలేదని గుర్తుచేసిన ఆయన.. ఒక్క సింగరేణి విషయంలోనే ఈ చొరవ తీసుకున్నామని చెప్పారు. సింగరేణిలో ఉద్యోగాలు తగ్గుతున్నాయని, బొగ్గు ఉత్పత్తి పడిపోతోందని.. సంస్థకు రావాల్సిన రూ.వేల కోట్ల బకాయిలు పేరుకుపోయి, సంస్థభవిష్యత్తు ఆందోళనకరంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో నైని, తాటిచర్ల-2 బొగ్గు గనులను కేటాయించడం కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ అభివృద్ధి పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

మంగళవారం ఢిల్లీలోని తన శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు.

తాటిచర్ల-2 గనిలో దాదాపు 182 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని, దాని ద్వారా ఏటా 6 మిలియన్ టన్నుల చొప్పున 40-50ఏళ్లపాటు బొగ్గు ఉత్పత్తి అవుతుందని ఆయన తెలిపారు. అన్నింటికీ మించి.. ఈ గనిలో ఉన్న బొగ్గు నాణ్యమైనదని, గ్రేడ్-8 రకానికి చెందినదని గుర్తుచేశారు. ఈ గని సింగరేణికి లాభాలు చేకూరుస్తుందని.. దీని ద్వారా సింగరేణికి రూ.64 వేల కోట్ల ఆదాయం వస్తుందని చెప్పారు. వేలం లేకుండా సింగరేణికి ఈ గనిని కేటాయించడం వల్ల ఆక్షన్ ప్రీమియం రూపంలో సంస్థకు రూ.2,550 కోట్లు మిగులుతాయన్నారు. అదేవిధంగా, తెలంగాణ ప్రభుత్వానికి కూడా రాయల్టీ సహా వివిధ మార్గాల్లో దాదాపు రూ.16 వేల కోట్ల వరకు ఆదాయం సమకూరుతుందని.. దాదాపు 1200 అదనపు ఉద్యోగాల కల్పన జరుగుతుందని కిషన్‌రెడ్డి తెలిపారు.

### 2015లో 32 భూగర్భ గనులు..

రోజురోజుకూ బొగ్గుగనులు మూతపడుతుండటంతో సింగరేణి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. 2015లో సింగరేణికి 32 భూగర్భ గనులుంటే ప్రస్తుతం ఆ సంఖ్య 21కి పడిపోగా.. 16 ఓసీపీలు ఏర్పాటయ్యాయి. 2000-01లో సంస్థ కార్మికులు, అధికారుల సంఖ్య 1,05,627 కాగా.. ఇప్పుడా సంఖ్య 40,136కు తగ్గింది. 2015 వరకు తెలంగాణలో ఉన్న బొగ్గుగనులన్నింటినీ ప్రభుత్వం సింగరేణికే కేటాయిస్తూ వచ్చింది. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత 2015లో తీసుకొచ్చిన కొత్త చట్టాలతో బొగ్గు గనులు వేలంలోకి వెళ్లటంతో సింగరేణి మనుగడపై అనుమానాలు పెరిగాయి. సత్తుపల్లి బ్లాక్-3, కోయగూడెం బ్లాక్-3, కళ్యాణఖని బ్లాక్-6, శ్రావణపల్లి గనుల్లో బొగ్గు నిక్షేపాల గుర్తింపునకు సింగరేణి రూ.66 కోట్ల దాకా ఖర్చు చేయగా.. కేంద్రం ఆ గనులను సింగరేణికి కేటాయించకుండా వేలంలో పెట్టింది.

## ఉప్పల్ అభివృద్ధిపై ముఖ్య మంత్రికి వినతిపత్రం అందజేసిన

# ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**ఉప్పల్ /జూలై 7 /వన్ నేషన్ :** నాచారంలోని తెలంగాణ ఫుడ్స్ బాలామృతం ప్లాంట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు కీలక అభి వృద్ధి పనులపై ముఖ్యమంత్రి కి వినతిపత్రాలు అందజేశా రు.ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో విద్యా, రక్షణ, గృహ వసతి మరియు మౌలిక సదు పాయాల కల్పనకు సంబంధి చి లక్ష్మారెడ్డి పలు ప్రతిపాదన లను ముఖ్యమంత్రి ముందు ఉంచారు. వీటిలో ముఖ్యంగా ఉప్పల్ భాగాయత్ లేదా నియోజకవర్గంలో అనువైన ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు భూమి ని కేటాయించాలని కోరారు. అలాగే, రామంతాపూర్ డివి జన్‌లో ప్రజలకు మెరుగైన భద్రత కల్పించేందుకు నూత న పోలీస్ స్టేషన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

గృహ వసతి కల్పనలో భాగం గా, గత 40 ఏళ్లుగా నాచారం లో ని టీఎస్ ఫుడ్స్ ఎదురుగా నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఇవ్వా లని కోరారు.అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ మరి యు స్థానికులకు ఆహ్లాదకర మైన వాతావరణం కల్పించే దుకు నాచారం పటేల్ కుంట చెరువు,రామంతాపూర్ చిన్న చెరువులను అభివృద్ధి చేయా లని కోరారు.ఈ చెరువుల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి, వాకింగ్ ట్రాక్‌లు మరియు ఓపెన్ జిమ్‌ల నిర్మా ణంతో పాటు, దోమల సమ స్యను నివారించేందుకు తగిన చర్యలు చేపట్టాలని విన్నవిం చారు.నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి సంబంధించి ఎమ్మెల్యే సమర్పించిన ఈ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సంబంధిత శాఖల అధికారులతో సమీక్షిం చి, తగిన చర్యలు తీసుకోవా లని ఆదేశిస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కార్యాలయం వెల్లడించింది.

# పారిశ్రామికవేత్తలుగా రైతులు

(1వ పేజీ తరువాయి)

చెప్పారు. తిమ్మమ్మ మర్రిమానుతో సహా రాష్ట్రవ్యాప్తంగా 100 ఎక్స్‌పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేయడమే లక్ష్యమన్నారు. పోలవరం, దిండి, గండికోట, కంబం చెరువులాంటి ప్రాంతాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. లంబసింగి, అరకు సమీపంలో రిసార్ట్ ఏర్పాటు చేయాలన్నారు. జిందాల్ సంస్థ లంబసింగి, అరకు ప్రాంతాల్లో రిసార్ట్స్ ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతోందని తెలిపారు. ఏటికొప్పాక, కొండపల్లి, ధర్మవరం, మంగళగిరి, ఉప్పాడ, పొందూరు కళారూపాలను కూడా పెద్దఎత్తున ప్రోత్సహించాలన్నారు. పర్యాటక రంగం నుంచి రాష్ట్ర ఆదాయం పెరిగేలా చూడాలన్నారు. పర్యాటకరంగం అభివృద్ధికి అవసరమైన హోటల్ గదులు పెద్దఎత్తున వస్తున్నాయన్నారు. 2024లో 4,390 హోటల్ రూములు ఉంటే.. ఈ రెండేళ్లలో 9,364కు నిర్మాణంలో ఉన్నాయని వెల్లడించారు.

### సోలార్ సెల్స్ తయారీలో అగ్రగామి కావాలి

రెన్యూవబుల్ ఎనర్జీ విస్తృతం కావడంతో సోలార్ సెల్స్ తయారీ పరిశ్రమలను రాష్ట్రానికి ఆహ్వానించాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. సోలార్ సెల్స్ తయారీలో ఏపీ అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు. ఇంకా ఏర్పాటు చేయాల్సిన 38 ఎంఎ?సఎంఈ పార్కులను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. రైల్వే టెర్మినల్స్‌కు ఎంఎస్‌ఎంఈలను అనుసంధానం చేయాలని సూచించారు. సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, కందుల లక్ష్మీ దుర్గేశ్, సీఎస్ సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. డీఎస్ఆర్ హాస్పిటాలిటీ సర్వీసెస్ నెల్లూరు జిల్లాలో 4-స్టార్ హోటల్ నిర్మాణం. రూ.139.92 కోట్ల పెట్టుబడి, 180 మందికి ఉద్యోగాలు.

## కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే

# ప్రభుత్వ లక్ష్యం: రేవంత్ రెడ్డి

(1వ పేజీ తరువాయి)

మహిళల భాగస్వామ్యంపై సీఎం ప్రత్యేక ప్రస్తావన చేశా రు. ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ నుం చి నేటి మంత్రి సీతక్క వరకు మహిళలు రాజకీయాల్లో అసాధారణ ప్రతిభను కనబ రుస్తున్నారని ఆయన కొని యాడారు. మహిళల ఆర్థిక సాధికారతకు తమ ప్రభుత్వం అత్యంతప్రాధాన్యతనిస్తోందని చెబుతూ, వచ్చే 2034 నాటికి కోటి మంది ఆడబిడ్డల ను ఆర్థికంగా కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలు తీసుకుంటోం దని, ఇందులో భాగంగానే మహిళలకు వెయ్యి బస్సుల యాజమాన్య హక్కులను కల్పించడంతో పాటు, వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టు బాధ్యతలను వారికి అప్పగించామని వివరించారు రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల్లో 2 కోట్ల మందికి పైగా మహిళల కు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మహిళల పేరుతోనే ఇండ్లను మంజూరు చేస్తున్నామని గుర్తు చేశారు.

విద్య, ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభు త్వం ప్రత్యేక దృష్టి సారించిం దని సీఎం స్పష్టం చేశారు. "పేదల బిడ్డలు ఆకలితో అల మటించకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రవేశపెట్టాం. విద్యా ర్థులతో పాటు ఉపాధ్యాయు లకు కూడా అల్పాహారం, మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తున్నాం. కార్పొరేట్ పాఠ శాలలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలను తీర్చిదిద్దు తున్నాం. ఇది మాకు ఖర్చు కాదు, విద్యార్థుల భవిష్యత్తు కోసం చేస్తున్న పెట్టుబడి" అని ఆయన ఉద్ఘాటించారు. కేవ లం ఓటు బ్యాంక్ కోసం కాకుం డా, విద్యార్థుల ఆరోగ్యం, చదువుల మెరుగుదలకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆయన తెలి పారు.అంతేకాకుండా, పట్టణ ప్రాంతాల్లోని పేదలను ఆదుకునేందుకు లక్ష ఇండ్లను నిర్మించడమే తమ లక్ష్యమని, అలాగే 3 కోట్ల 28 లక్షల మంది తెలంగాణ బిడ్డలకు సన్నబియ్యం అందిస్తున్నామ ని వివరించారు. చివరగా, ఉప్పల్ నియోజకవర్గాన్ని ఎటువంటి రాజకీయాలకు తావు లేకుండా, సమగ్రంగా అభివృద్ధి చేస్తామని ముఖ్య మంత్రి హామీ ఇచ్చారు.

Printed, Published and Owned by K.YOUVARAJ Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: K.YOUVARAJ, RNI No. APTEL/2010/33523, E-mail: onenation014@gmail.com.